
సాహిత్య కళారంగాలలో ప్రవేశం ఉన్నా,
ఆరాధించి, ఆస్వాదించగలిగినా
చివరకు పోషించదలచినా
ఎంతటి కరకు హృదయానికైనా సున్నితత్వం
చేకూరుతుంది.
ఇది అధికార, వ్యక్తిగత, పారివారిక, సామాజిక
నిర్వహణబాధ్యతకు మానవీయత,
మనోహరతను చేకూర్చుతుంది.



స్నేహం కోసం ప్రాణమివ్వడం కష్టమేమీ కాదు
అంతటి త్యాగం చేసే స్నేహితుణ్ణి పొందటం కష్టం.

నీ శత్రువు మీద రగుల్చుకున్న ఆగ్రహజ్వాల
అతనికన్నా నిన్నే ఎక్కువగా దహించివేస్తుంది.

...... ఇలాంటివి ఎన్నో




సౌమ్యత, ధైర్యం, అభ్యాసం, సమయపాలన, యుక్తా
యుక్తవిచక్షణ, దృఢసంకల్పం వీటన్నింటి యొక్క
సమన్వయం విధినిర్వహణను సులభతరం,
ఆనందమయం చేస్తుందని, దానివలన అసాధ్యమైన
లక్ష్యాలు లేనేలేవని వీరి నమ్మకం. వీరి నమ్మకాన్ని, ఈ
సత్యాన్ని ఎవరు మాత్రం కాదనగలరు?

ఆణిముత్యాలు

సేకరణ చెప్యాల మలహల్ రావు

# ఆణిముత్యాలు



సేకరణ

చెప్యాల మలహల్ రావు

# ఆణిముత్యాలు

సేకరణ : చెప్యాల మలహాల్‌రావు
అడిషనల్ డెప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్
సైబరాబాద్, గచ్చిబౌలి, హైదరాబాద్.
malhalrao@gmail.com
ప్రతులు : 2000
ప్రథమ ముద్రణ : మే, 2009
పునర్ముద్రణ : 2010
వెల : 80 రూపాయలు
ప్రతులకు : నవోదయ బుక్‌హౌస్,
కాచిగూడ 'X' రోడ్,
హైదరాబాద్ - 500027
ఫోన్ : 24652387,55169585.
: విశాలాంధ్ర, పబ్లిషింగ్‌హౌస్
4-1-435, బ్యాంక్ స్ట్రీట్,
విజ్ఞాన్‌భవన్, హైదరాబాద్ - 500001.
: శైలి పబ్లికేషన్స్
స్టాల్ నెం. 46, ప్లాట్‌ఫాం నెం. 60.
ఎం.జి.బి.ఎస్., హైదరాబాద్.
సెల్ నెం: 98850 45360,
99664 42038
కవర్ డిజైన్ : శ్రీనాథ్
డిటిపి, టైప్ సెట్టింగ్ &
ముద్రణ : హిమాలయ గ్రాఫిక్స్
చిక్కడపల్లి, హైదరాబాద్.
ఫోన్: 66100227

## నా మనవి

మహాత్ములు, మహాకవులు, తత్త్వవేత్తలు సుదీర్ఘ అనుభవం నుండి వెలువడిన కొన్ని సూక్తులను ఈ పుస్తకంలో పొందుపర్చడం జరిగింది. ఇందులోని సూక్తులు నీతిబోధ చేస్తున్నట్లే కాక, తట్టిలేపుతున్నట్లు ముందుకు నడిపిస్తున్నట్లుగా తోస్తాయి. అలా చదువుకొంటూ పోతే భుజాలు తడుముకునేట్లు చేసేవి కొన్ని గిల్లి మార్గం చూపేవి మరికొన్ని...

మన దినచర్యలో భాగంగా వార్తాపత్రికల్లో, పుస్తకాల్లో, టీవీల్లో, ధర్మ ప్రచారకుల, అనుభవజ్ఞుల మాటల్లో ఎన్నోమంచి వాక్యాలు మనం వింటుంటాం. అందులో నాకు నచ్చినవి నన్ను ఆలోచింపజేసినవి ఈ పుస్తకంలో చేర్చడం జరిగింది.

ఈ సేకరణ ముందుచూపుతో చేసిన పని కాకపోవడం వల్ల, ముద్రించే ఆలోచన లేకపోవడంవల్ల ఆయా సందర్భాలలో ఈ కొటేషన్స్ ఎవరివో ఆయా సమయాలల్లో తెలుసుకునే అవకాశం లేకపోవడం వల్ల ఆ మహనీయుల పేర్లను ఉటంకించలేకపోయినందుకు క్షమించగోరుతున్నాను. అంతేగాక నేను చేసింది కేవలం సేకరణ మాత్రమేనని మనవి చేసుకుంటున్నాను.

ఈ పుస్తకం చదివి చదివించే పాఠకులందరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.

చెప్యాల మలహాల్‌రావు

34 భావన ఎన్‌క్లేవ్, ఫేస్ 3,
న్యూబోయిన్‌పల్లి, సికింద్రాబాద్,
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్,
ఇండియా.
98491 23648

ఎ. జయశంకర్
M.A. (Eng.Litt), M.A. (Pol.Sci),M.A. (History)
LL.B., B.E.d., CCJ &MC
ADVOCATE

Ph: 0870-2546683(O), Cell: 9346312988
Flat No. 310, Shubhadarshini Residency,
Nayeemnagar, HANAMKONDA-506009.

మిత్రులు మలహాల్‌రావుగారి వృత్తికీ, ప్రవృత్తికీ కుదరని వ్యాసంగం ఇది. ఇంతకు ముందు ఎంతోమంది మిలటరీలో అత్యున్నత స్థానాల్లో ఉన్నవారూ, ఐపియస్, వైద్య శాస్త్రం ఇంకా బహుళార్థ వ్యాపకాల్లో డా.మహీధర నళినీ మోహన్ లాంటి శాస్త్రవేత్తలూ చాలా లోతుగా స్పృశించాలిలాంటి అంశాల్ని, వారికి నమ్మకముందో లేదో తెలియదుగానీ, పూర్వ జన్మ వాసనో, ఈ జన్మ సువాసనో ఈ పనికి ప్రేరణ కలిగించి ఉంటుందనుకుంటాను. నేను ఇలాంటి ప్రయత్నాలొకటి రెండు చేశాను గానీ, ఇప్పటిదాక నీతిశాస్త్రం, శతక సాహిత్యం, సుభాషితాలు విరివిగా లభిస్తున్నాయి గదా! మళ్ళీ మన ప్రయత్నం అవసరమా అని సందిగ్ధంలో పడ్డాను. మలహాల్‌రావు గారు సాహసించి ముందుకడుగేశారు. నిత్యం రామాయణం మీద కొత్త పుస్తకాలు ఎన్నో వస్తున్నాయి, వస్తూనే ఉంటాయి కూడా. ఎందుకయ్యా రామాయణం మీద రాస్తావు, ఎందరో రాశారు కదా మళ్ళీ నువ్వు రాయటం అవసరమా అని ప్రశ్నిస్తే

ఎందరో వ్రాసినట్టి కథ యింకను వ్రాయగనేలఅన్నవా
రెందరో రాసిరెందులకు అందులకే రచియించుచుంటివే
రెందరో తిందురన్నమని ఎవ్వడుమాను స్వకీయ భోజనం
అందము రామచంద్రకథ అన్నము పానము భక్తకోటికిన్

అని జవాబిచ్చాడట.

అందుకే వీరి ప్రయత్నం సముచితమేననిపిస్తోంది. సాహిత్య కళారంగాలలో ప్రవేశం ఉన్నా, ఆరాధించి, ఆస్వాదించగలిగినా, చివరకు పోషించదలచినా ఎంతటి కరకు హృదయానికైనా సున్నితత్వం చేకూరుతుంది. అధికార నిర్వాహణా బాధ్యతకు మానవీయనత మనోహరతను చేకూరుస్తుంది. అయితే అవకాశ వాదంగా వ్రాయబడ్డ మాటల్ని మన మనోనేత్రంద్వారా పరిశీలించి, హృదయపలకం మీద పరీక్షకు పెట్టి వాటి అర్హతను నిర్ణయించుకోవాలి.

ఉదాహరణకు.

ఎప్పటికెయ్యది ప్రస్తుత
మప్పటకా మాటలాడి అన్యులమనసుల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతీ

ఇది మంచిమాట అవుతుందా! వ్యవహార కుశలత అవుతుందేమో గానీ, సత్యవాక్యము, ఆచరణయోగ్యం ఎంతమాత్రంకాదు. ఇక శుక్రాచార్యుడు బలిచక్రవర్తిని మాట తప్పి ప్రమాదం నుండి రక్షించుకోమని సమర్థింపుకోసం చెప్పిన పద్యం

వారి జాక్షులందు వైవాహికములందు
ప్రాణ విత్త మాన భంగమందు
జకిత గోకులార్త జనులరక్షణయందు
బొంక వచ్చు నఘము పొంద దధిప.

అందుకు బలి చక్రవర్తి ఇచ్చిన సమాధానం.

కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిన్ బొందరేవా
రేరీసిరిమూటగట్టుకొని పోవంజాలరే భూమిపై
పేరైనన్ గలదే శిబి ప్రముఖులుర్విన్ యశఃకాములై
ఈలే కోర్కులు వారలన్ మరచిరే యిక్కాలమున్ భార్గవా.

ఇన్ని మినహాయింపులు ఇచ్చిన తర్వాత ఇది క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌ను మించిపోయింది. నూతులకంటె బావులకంటె, సుతులకంటె యజ్ఞ యాగాదులకంటె ఒక "సూన్నృత వాక్యము" మేలని మహాభారతంలో చెప్పినమాట చాలా గొప్పది. శ్రీకృష్ణుని సమయస్ఫూర్తో, అవకాశవాదమో, గెలుపే ప్రధానమయిన ఎత్తుగడో తెలియదుగానీ ధర్మరాజుకు యుగ యుగాలకూ పోనీ అపవాదు మిగిల్చాడు.

కులమునీరు జేసి, గురువును జపించె
పొసగ ఏనుగంత బొంకు బొంకె
పేరు ధర్మరాజు పెనువేప విత్తయా - అని
గ్లోబల్ న్యాయమూర్తి - వేమన ఎప్పుడో చెప్పాడు.



ఎవరెన్ని చెప్పినా
సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్
నబ్రూయత్ సత్యమప్రియం.
ప్రియంచనానృతం బ్రూయాత్
ఏషధర్మ సనాతన

సత్యమే చెప్పాలి. సత్యాన్ని ప్రియంగా చెప్పాలి.
ప్రియమైనదని అసత్యం చెప్పరాదు.
యిది సనాతన ధర్మం.

ఏ వాక్యమైనా చదవగానే ఒక్క నిమిషం ఆలోచింప జేయగలిగి విచక్షణతో ముందుకు వెళ్ళమని హెచ్చరించే గుణం కలిగి ఉంటే పాఠకులపై తప్పక ప్రభావం చూపుతుంది. ఎన్నికైన మన్నికైన సేకరణ కర్త మలహాల్‌రావు గారికి ఆరోగ్యమస్తు, ఆనందమస్తు.

**ఎ. జయశంకర్**

## అంకితం

ఈ పుస్తకం చదివి ఆస్వాదించే
సహృదయులకు

# ప్రవేశిక


| | | సూక్తులు |
|---|---|---|
| 1. | ఆణిముత్యాలు | 150 |
| 2. | నగ్నసత్యాలు | 25 |
| 3. | మధుర వచనాలు | 100 |

# ఆణిముత్యాలు

స్నేహం కోసం ప్రాణమివ్వడం
కష్టమేమి కాదు. అంతటి త్యాగం
చేసే స్నేహితుణ్ణి పొందటం కష్టం.

కష్టాలను అధిగమించే శక్తి
నిట్టూర్పు కంటే,
చిరునవ్వుకే ఎక్కువ.
- మదర్ థెరిసా



సమర్థునికి
అసమర్థుడు అందజేసే
అభినందన ఈర్ష్య!

విజయానికి కారకులు
కోకొల్లలు ఉంటారు,
కాని అపజయం అనాధగానే
మిగిలిపోతుంది.



నీ శత్రువు మీద
నీవు రగుల్చుకున్న ఆగ్రహజ్వాల
అతని కన్నా నిన్నే ఎక్కువగా
దహించివేస్తుంది.

- చైనా సామెత

అసమర్థుడు
తన అదృష్టాన్ని వెతుకుతాడు.
సమర్థుడు
తన శక్తిపై బ్రతుకుతాడు.

\- చైనా సామెత



ఏది తప్పో, ఏది ఒప్పో
అంతరాత్మ
చెపుతూనే ఉంటుంది!
తెలియదనడం ఒట్టి వంచన!

శాలువ కప్పినంత మాత్రాన
ధీశాలిత్వం రాదనడానికి
ఒక ఉదాహరణ
గంగిరెద్దు.



నీకన్నా
అరటి తొక్క నయం.
తన నెత్తిన కాలేస్తేనే
పడదోస్తుంది.

ఒక మూర్ఖుడిని
చూడకూడదనుకుంటే
ముందు నీ అద్దాన్ని
బద్దలు కొట్టు.

- రెబిలియస్

ముందుకు పోవడం
మంచిదే, కాని
ఇతరులను
పడదోసికాదు.

అంతరాత్మ ఒక స్నేహితునిలా
ముందు హెచ్చరిస్తుంది,
ఆపై న్యాయమూర్తిలా
శిక్షిస్తుంది.

పొగిడే వానితో జాగ్రత్త,
ఖాళీ చెంచాతో
తినిపిస్తుంటాడు.

దేనికీ సాహసించని
వాడు ఏదీ
ఆశించనక్కరలేదు.



ఎంతో తెలుసుకుంటే గాని
మనకేమీ
తెలియదని తెలియదు.

మన అజ్ఞానాన్ని
తెలుసుకోవడమే
నిజమైన జ్ఞానం.
- సర్వేపల్లి



మనకు ఏమి తెలియనప్పుడు
మౌనంగా ఉండాలి
అలాగే
అన్ని తెలిసినప్పుడు కూడా!

ఒక మంచి పని చేసి ఊరుకో
దాని బాగోగులు
చర్చించుకోవలసింది
యితరులు, నీవు కాదు.



ప్రశంస పన్నీరు వంటిది
దాన్ని వాసనచూసి
వదిలివేయాలే
తప్ప త్రాగుతూ కూర్చోకూడదు.

మగవాళ్లలో
మంచివాళ్లుండొచ్చు,
కాని మొగుళ్లంతా ఒక్కటే.



నీ బాధకు
ఏదైనా కారణం కావచ్చు,
కాని ఆ కారణంతో
ఇతరులకు హాని చేయకు.

మనిషి విజయం
ఆర్జించిన డబ్బును బట్టిగాక,
సాధించిన మనశ్శాంతిని బట్టి
తెలుస్తుంది.



కెరటం నా ఆదర్శం.
లేచి పడినందుకు కాదు,
పడినా లేచినందుకు.

ఉదయం కాదనుకోవడం
నిరాశ, ఉదయించి అట్లాగే
ఉండాలనుకోవడం దురాశ.

- కాళోజీ

నేరం చేసే
అవకాశం ఉండరాదు,
నేరం చేయాల్సిన అవసరం
ఉండకూడదు.

కోపానికి
తగిన మందు
ఆలస్యమే.

యదార్థాలను
విస్మరిస్తే అవి ప్రతీకారాన్ని
తీర్చుకుంటాయి.

ఋషులు మాట్లాడరు.
నిపుణులు మాట్లాడతారు,
మూర్ఖులు వాదిస్తారు.



మనం ఎటువంటి వారమనేది
మన మాటలలో
బయటపడుతుంది.

మొత్తం మానవాళిని
ప్రేమించడం సులువే,
కాని పొరుగువారిని
ప్రేమించడం కష్టం.



ధర్మంవైపు నిలబడితే
దర్భ కూడా
బ్రహ్మాస్త్రం అవుతుంది.

ఆమె తల్లి అతడు కొడుకు.
చిన్నప్పుడు ఏడిపించాడామెను
అన్నం తిననని
ఏడిపిస్తున్నాడిప్పుడు
అన్నం పెట్టనని.

సంతోషం మనోభావనే కాని ఒక
స్థితి కాదు, సుఖదు:ఖాలనేవి
మానసిక దశలు మాత్రమే, ప్రత్యేక
పరిస్థితుల పేర్లేమీ కాదు. సంతోష
విషాదాలు వస్తువుల్లో కాక
భావనలు, విశ్వాసాల్లో ఉంటాయి.
- శ్రీరామ్ శర్మ ఆచార్య

నాయకత్వం అంటే - కష్టించి
పనిచేశాక విజయం వరిస్తే
నాయకుడన్నవాడు ఆ గొప్పతనాన్ని
బృందంలోని సభ్యులందరికి
వర్తింపజేయాలి. అపజయం
ఎదురైతే నాయకుడే
దానిని భుజాన వేసుకోవాలి.



కర్రలు, రాళ్ళు ఎముకలనే
విరగ్గొడతాయి, కాని మాటలు
మనుషులమధ్య
సంబంధాలను విడగొడతాయి.

నేను నా లక్ష్యాన్ని చేరుకునేటట్లు
చేసిన రహస్యాన్ని మీకు
చెప్పనివ్వండి. నేను పట్టిన పట్టు
విడువకపోవడంలోనే నా శక్తి
పూర్తిగా ఇమిడి ఉంది.

- లూయిస్ పాశ్చర్

నువ్వు ఉత్తమమైన వాటిని
జీవితంలో చేయకుండా
జీవితం ఉన్నతంగా ఉండాలని
ఆశించడంలో అర్థం లేదు.

గాలిలేని చోట పెట్టిన దీపం
నిశ్చలంగా ఉన్నట్లు మనస్సు కూడా
నిశ్చలంగా వుండాలి. సమస్యలకు
అప్పుడే పరిష్కారం దొరుకుతుంది.

-భగవద్గీత



సంపద కోసం సుగుణాన్ని, అధికారం
కోసం స్వేచ్ఛను అమ్ముకోకు.

-బెంజమిన్ ఫ్రాంక్లిన్

రాజకీయం అనేది గొప్పకళ.
పేదలనుండి ఓట్లు, సంపన్నులనుండి
నోట్లు తీసుకుని ఒకరినుండి
మరొకరిని రక్షిస్తామని చెప్పడమే
రాజకీయం.

బలం అనేది శారీరక పటుత్వం
నుండి వచ్చేది కాదు.
అది అజేయమైన దృఢసంకల్పం
నుండి ఉద్భవిస్తుంది.

\- మహాత్మాగాంధీ

అచ్చట ఎవరికి స్వర్గమో, ఎవరికి
నరకమో ఎవరు ఎరుగరు,
కానీ యిచ్చట మాత్రం దుష్టులకు
స్వర్గ సుఖాలు, కష్టజీవులకు
నరక యాతనలు.

ఇంతకు ముందు చేసినదానికన్నా
భిన్నగా ఏ పని చేయడానికి
ప్రయత్నించినా
అది సృజనాత్మకతే అవుతుంది.

ఓ మహాసామ్రాజ్యం కూడా
ఒకప్పుడు ఊహగా ఉన్నదే.
- ఎమర్ వీలర్



నువ్వు ఎప్పుడూ ఏమి చేయగలవో
అదే చేస్తుంటావు,
అందుకే ఎప్పుడూ నువ్వు
ఏది పొందుతుంటావో
అదే పొందుతావు.

అనుకున్న ఫలితం రాకపోతే
ఫలితం వచ్చే వరకూ
మళ్లీమళ్లీ శాస్త్రానుగుణంగా
ప్రయత్నించాలి.

- మహాత్మాగాంధీ



నిటారుగా ఉన్న పర్వత శిఖరాన్ని
అధిరోహించాల్సి వచ్చినప్పుడు
సమర్థుడైన పర్వతారోహకుడు తన
అంతఃశక్తి దృఢసంకల్పాలను
కూడదీసుకుంటాడు.

ఓటమి తాత్కాలిక ప్రతిష్టంభనే
తప్ప పరాభవం కాదు!
ప్రతిష్టంభనను ఓటమి అనడం
నిద్రను మరణం
అనడమే అవుతుంది



జ్ఞానము పంచిపెడుతున్న
కొద్దీ పెరిగే ధనము,
ఒక జ్యోతి ద్వారా ఎన్ని జ్యోతులు
వెలిగించినను మొదటి జ్యోతి
కాంతి తగ్గదు కదా!
- స్వామి వివేకానంద

నీకేదో తెలుసునని
నీవు అనవచ్చు కాని
నీవు చేసే పనులు
నీకేది ఎంత తెలుసో
సుస్పష్టం చేస్తాయి.



పైకి విచారించడం కన్నా లోపల
విచారించడం ప్రమాదకరం.
బయటికి వచ్చే అశ్రువులను
తుడిచి వేయవచ్చు,
కాని మనసులోని అశ్రువులు
మచ్చలుగా మిగిలిపోతాయి.

అగ్నిని తలక్రిందులుగా పట్టుకున్నా
దాని జ్వాలలు పైకి ప్రసరిస్తాయి,
అలాగే కార్యశూరునికి
ఎన్ని ఇక్కట్లు కలిగినా
అతని ధైర్యం సడలకూడదు.



హింసా మార్గంతో దేనినైనా
సాధించడం కల్ల, కంట్లో పడిన
నలుసును తీయడానికి ముల్లును
ప్రయోగిస్తే కన్నే పోతుంది.

ప్రతీకారాన్ని తీర్చుకోవడంలో
ఒక వ్యక్తి తన శత్రువుతో సమానుడే,
కాని దానిని వదులుకోవడంతో
అతనికన్నా గొప్పవాడవుతాడు.



మౌనాన్ని
అర్థం చేసుకునే
వ్యక్తికి లోకంలో ఏదైనా
అర్థం అవుతుంది

అహింస పిరికితనం కాదు. అదే
వీరుని ఉత్తమోత్తమ గుణం.



ఎదుటి వారు మనలను అర్థం
చేసుకోలేకపోవడం మనకు అంతగా
సంబంధంలేని విషయం అయితే
మనం ఎదుటి వారిని అర్థం
చేసుకోలేకపోవడం మాత్రం పూర్తిగా
మనకు సంబంధించిన విషయం.

\- కన్ఫ్యూషియస్

సాహసం శారీరకమైందికాదు,
మానసికమైనది.

మంచంలో పడుకున్నవాణ్ణి మరణం
తీసుకుపోను అని భయపెడుతుంది,
మోసుకుపోవాలని. నడుస్తున్నవాణ్ణి
మరణం పిలుస్తుంది
నడిపించుకుపోవచ్చని.

మనిషి తాను తినదల్చుకున్న
జంతువుతో చివరి క్షణం దాకా
స్నేహంగా ఉండగలడు. ఇలాంటి జీవి
జగత్తులో మరెక్కడా లేదు.

- సామ్యూయేల్ బట్లర్



అబద్ధాలు చెప్పేవానికి
లభించే శిక్ష ఏమిటంటే
అతడు అరుదుగా
నిజం చెప్పినా ఎవ్వరు నమ్మరు.

పరాజయం అంటే నువ్వు చేసిన
పనిని వదిలి పారిపొమ్మనటం కాదు,
ఆ పనిని మరింత శ్రద్ధగా
పట్టుదలగా చేయమని అర్థం.
- మహాత్మాగాంధీ



వైఫల్యం నిరాశకు
కారణం కాకూడదు.
కొత్త ప్రేరణకు
పునాది కావాలి.

నీవు చెప్పిన దానితో నేను
విభేదిస్తాను, అయితే నీ భావప్రకటనా
స్వేచ్ఛకోసం చివరి క్షణం వరకు
పోరాడుతాను.

- ఓల్టేర్

అనారోగ్యానికి
వ్యతిరేకంగా వైద్యుడే కాదు
రోగి కూడా పోరాటం చేయాలి.

- హిప్పోక్రేట్స్

దేనినీ అడ్డంకి అనుకోవద్దు.
ప్రతిదానిని విజయాన్ని
సాధించే
ఓ మెట్టుగా భావించాలి.



పొగడ్త, పొగిడే వాడిని,
పొగడబడేవాడిని
అవినీతి పరులుగా చేస్తుంది.

మనకోసం మనం జీవించడం
మానేస్తే జీవితం
సాహసయాత్రగా మారుతుంది.
- జె.ఎస్.గోల్డ్ స్మిత్



ఒక వ్యక్తి గుణగణాలు
పరిశీలించాలంటే
అతనికి అధికారం
ఇచ్చి చూడాలి.
-అబ్రహం లింకన్

క్రౌర్యానికి శౌర్యానికి
ఉన్న తేడా -
వీధి రౌడీకి, సైనికుడికి
ఉన్న తేడానే.



అవమానాలకు
గురైనవాడు తీర్చుకునే
ప్రతీకారాన్ని ద్వేషం అంటారు.

తెలియక చేసింది తప్పు,
తెలిసి చేసింది నేరం,
నేరానికి శిక్ష పడాలి,
తప్పుకు ప్రాయశ్చిత్తం కావాలి.



వివేకవంతులు
తమ జ్ఞానాన్ని ప్రదర్శించరు,
ఉపయోగించుకుంటారు.

అనివార్య యుద్ధం
అంటూ ఉండదు.
యుద్ధం వచ్చింది అంటే
మానవ మేధస్సు
విఫలమైందన్న మాట.



మహనీయులకు
ఆదర్శాలుంటాయి,
ఇతరులకు
కోరికలుంటాయి.

ఇద్దరి మధ్య వైరం
సంభవించిందంటే అందుకు
వారిలో ఒక్కరే కారణం కావచ్చు.
కాని అది దీర్ఘకాలం సాగిందంటే
ఇద్దరూ బాధ్యులే.

- థామస్ ఫుల్లర్



భయం ఎప్పుడు
అజ్ఞానం నుండే
జన్మిస్తుంది.

- ఎమర్సన్

మీ సరళ స్వభావం
మీరు చేసే కార్యాలను కూడ
సహజ తరం చేస్తుంది.



ఆకాశంలో రాబందు
ఎంత ఎత్తు ఎగిరినా
వెతికేది మృతకళేబరాలకోసమే,
తుమ్మెద ఎంత దిగువన ఉన్న
గ్రోలేది మకరందమే.

క్రోధాన్ని
మింగలేకపోయినా
కక్కకూడదు.



నిజం చెప్పటానికి
ఒప్పుకోవడానికి
ధైర్యం కావాలి.

కృతజ్ఞత అనేది
చెల్లించి తీరాల్సిన
రుణమే అయినా దాన్ని
వసూలు చేసుకునే అధికారం
ఎవ్వరికీ లేదు.

- రుసో



శాంతిని పరిరక్షించడానికి
ఉత్తమ మార్గం
యుద్ధానికి సిద్ధపడటమే.

- జార్జి వాషింగ్టన్

ఏ దేశంలోను
దారి ముందే ఏర్పడి ఉండదు.
మనం నడిస్తే అదే దారిగా
మారుతుంది.

- లూషన్



ఒక దేశం తాలూకు వ్యవస్థ అనేది
ఆదేశంలోని ధనికులపై
ఆధార పడదు.
మామూలు ప్రజలు పస్తులు
ఉండకపోతే ఆ దేశం బాగున్నట్లే.

- మహాత్మా గాంధీ

అసమర్థుడు
ఊహల్లో విహరిస్తే,
సమర్థుడు
వాటిని నిజం చేసుకునేందుకు
కృషి చేస్తాడు.



ప్రతి ఒక్కరిని నమ్మడం
ఎంత పొరపాటో,
ఏ ఒక్కరినీ నమ్మక పోవడం
అంతే పొరపాటు.

అహం వల్ల ఏర్పడే
అంధలోకం
చీకటి కంటే
ప్రమాదకరమైంది



దు:ఖ సమయంలో స్నేహితుణ్ణి,
యుద్ధ సమయంలో యోధుణ్ణి,
పేదరికంలో భార్యను,
వినయంలో గొప్ప వ్యక్తులను
పరీక్షించాలి.

సత్యం చెప్పాలి, సున్నితంగా,
ఆప్యాయంగా చెప్పాలి. సత్యమే
చెప్పాలి! ఎదుటి మనిషికి కష్టం
కలుగకుండా చెప్పాలి, ఎదుటి వారిని
విమర్శించకుండా చెప్పాలి, ఎదుటి
వారి సంతోషం కోసం
అసత్యం చెప్పొద్దు.



మనల్ని మనం మానవజాతికి
చెందినవారిగా భావిస్తాం.
అది నిజమే
కాని, మనలో మానవత్వం
ఎంత ఉన్నదో
పరిశీలించుకోవాలి.

సాంఘిక న్యాయం లేని
ఆర్థిక పెరుగుదల అమానుషం,
కానీ ఆర్థిక పెరుగుదల లేకుండా
సాంఘిక న్యాయం
అసాధ్యం.



ఆలోచన ఈ రోజు,
ఆచరణ రేపు అన్ననాడు
నీకు వర్తమానం తీయగా
ఉంటుందే తప్ప
భవిష్యత్తు తీయగా ఉండదు.

నిజానికి నీతి రెండు రకాలు.
మనం ఆచరించకుండా
ఇతరులకు చెప్పేది ఒకటి,
రెండోది మనం ఆచరిస్తూ
ఇతరులకు చెప్పనిది.



ధనం మానవులను
కొనగలదేమో కాని మనసులను
కొనలేదు. బంగారు పంజరం
విలువైనదే కావచ్చు, కానీ అందులోని
జీవికి అది బంధిఖానాయే.
ఆనందం అనేది మనిషి పొందే
అనుభూతిలో ఉంటుంది.

\- గోల్డ్ స్మిత్

మనం ఎప్పుడూ ఏదో ఒకటి
ఆశిస్తూనే ఉంటాం,
ఆశ నెరవేరినా నెరవేరకపోయినా
మనిషిలో ఆశ చావదు.
ఒక ఆశ నెరవేరితే మరొకటి,
జీవితమే ఆశలవల,
అదే దు:ఖానికి కారణం.

- జాన్సన్



నీ తప్పుల్ని
తెలియచేస్తున్నందుకుగాను
నీ శత్రువులను ప్రేమించు.

- బెంజిమిన్ ఫ్రాంక్లిన్

ప్రాణం కన్న ప్రియమైనది
ఈ లోకంలో మరేదీ లేదు.
మానవుడైన వాడు తన ప్రాణాన్ని
ఎంత ప్రేమగా చూసుకుంటాడో
ఇతరులపట్ల కూడా
అంతప్రేమగా ఉండాలి.

- మహాభారతం



ఒక గొప్పవాని గొప్పతనం
అతడు తనకంటే
తక్కువ వారితో వ్యవహరించిన
తీరును బట్టి తెలుస్తుంది.

- కార్లయల్

ఇతరులనుండి
నీవు ఏమి ఆశిస్తావో
దానినే నీవు ఇతరులకు చేయడం
నిజమైన మానవ ధర్మం.
- గౌతమ బుద్ధుడు



మన ఆంతర్యాన్ని బట్టే
ఆలోచనలు ఉంటాయి,
ఆలోచనలను అనుసరించి
ఆచరణ ఉంటుంది.
- గోథే

దేశభక్తులెప్పుడూ దేశం కోసం
తాము మరణిస్తామంటారు,
కాని ఎవరినైనా చంపుతామని
మాత్రం అనరు.



చెడును సహించి ఊరుకుంటే
అది మొత్తం వ్యవస్థనే
విషపూరితం చేస్తుంది.

- నెహ్రూ

మీ కంటే తక్కువ
అదృష్టవంతుల వద్ద
మీ ఆనందాన్ని గురించి
మాట్లాడకండి.



గెలవాలన్న తపన
తొలిగితే
ఓటమికి దగ్గరైనట్టే

తరచుగా అవకాశాలు
కోల్పోయేందుకు
ముఖ్య కారణం నిర్ణయాలు
వెంటనే తీసుకోకపోవడమే.

- ఫ్రాంక్లిన్



నీ శక్తి సామర్థ్యాలను పెంపు
చేసుకొనడానికి ఎక్కువ కాలాన్ని
వెచ్చించు, ఇతరులను విమర్శించే
సమయమే అప్పుడు ఉండదు.

నీకు నీవు
ప్రత్యేకంగా ఉన్నావని
గుర్తుంచుకో,
నీ పాత్రను నీకన్నా మంచిగా
ఇంకెవరు వేయలేరు.



ఉత్తముడు మంచిదనుకున్న
ప్రతి విషయాన్ని అర్థం
చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు,
అల్పుడు తనకు
ఉపయోగపడుతుందనుకున్న
విషయాన్ని గురించి మాత్రమే
ఆలోచిస్తాడు.

మంచివాళ్ళు చెడ్డవాళ్ళు అని
రాసులు పోసినట్లు
వేరు వేరుగా ఉండరు,
అవకాశాలు లేక
కొందరు మంచివాళ్ళుగా
మిగిలిపోతారు.



వర్షానంతరం మెరిసే
సూర్యకాంతి లాంటిది ప్రేమ,
రాత్రివేళ విజృంభించే
తుఫాను లాంటిది మోహం.

ప్రపంచాన్ని మనం
తయారు చెయ్యం,
అప్పటికే నెలకొని ఉన్న
వ్యవస్థలోకి వచ్చి
ప్రయోజకులు కావడానికి
మనం వాటికి అలవాటు పడాలి.



నా శక్తి కొలది
ప్రయత్నిస్తున్నాను అని
అనడం వల్ల ప్రయోజనం లేదు,
అవసరమైంది
సాధించడమే కావల్సింది.

ఒక విషయం నేర్చుకోవాలనే
కాంక్ష విద్యార్థులలో
కలిగించకుండా
వారికి బోధించడం
చల్లని ఇనుము మీద
సమ్మెటతో బాదడం వంటిది.



ధర్మం వేరు, నీతి వేరు.
సత్యాన్ని పలుకు అనేది ధర్మం
అయితే, ప్రాణం కాపాడటానికి
అసత్యం చెప్పు అనేది
నీతి అవుతుంది.

అన్నమో రామచంద్రా
అనే వాడిపైనా
విరుచుకుపడతారు జనం,
మేకల్నే బలి ఇస్తారు కాని,
సింహాలను, పులులను
కాదు కదా.

- అంబేడ్కర్.



సంకుచితత్వాన్ని మనమంతా
సంప్రదాయబద్ధంగా చేసుకున్నాం.
అందుకే మనకింకా
అర్థం కానిది
సర్వమానవ కళ్యాణం.

- నగ్నముని

మన జీవితంలో మూడు వంతులు
మన ప్రవర్తన మీదే ఆధారపడి
ఉంటుంది. దానిని గురించే
మనమెప్పుడూ
ఆలోచిస్తు ఉండాలి.

- మాథ్యూ అర్నాల్డ్



విజయం సాధించడం నుంచి
ఎవరూ నిన్ను
మోసం చేయలేరు -
నిన్ను నీవు
మోసం చేసుకుంటే తప్ప.

మనం సాధించిన దానితో
మనకు సంతృప్తి కలగడం
ప్రారంభిస్తే అక్కడితో
మన అభివృద్ధి ఆగిపోయినట్లే.



చేజారిన ఓ నిమిషాన్ని
భూమిపై ఉన్న సిరిసంపదలేవీ
తిరిగి చేకూర్చజాలవు.

- ఫ్రెంచ్ సూక్తి

కొత్త అభిప్రాయాలను
ఎపుడు అనుమానిస్తారు,
వ్యతిరేకిస్తారు, దానికి
మరో కారణం ఏదీలేదు,
అవి అంతకుముందే
ప్రచారంలో లేవు కాబట్టి.



తనకేది కావాలో గ్రహించి,
దాన్ని పొందేందుకు
హృదయాన్ని సంసిద్ధం చేసుకొనే
వ్యక్తికి ప్రపంచంలో
ఏదీ అసాధ్యం కాదు.
- నెపోలియన్ హిల్

అందం కంటిని
ఆకట్టుకుంటుంది,
సౌశీల్యం హృదయాన్ని
దోచుకుంటుంది.

- పరమహంస



మానవుడు తన అదృష్టం
కలసిరానప్పుడు మానవాతీత శక్తి
ఏదో ఉందని అనుకుంటాడు.
అదృష్టం బాగా ఉన్నప్పుడు అదంతా
తన గొప్పదనమే అనుకుంటాడు.

- జార్జ్ శాంతయన

ఇనుపకండరాలతో,
ఉక్కు నరాలతో,
వజ్ర సంకల్పంతో,
ఉన్న యువకులకు
అపజయం లేదు.

- స్వామి వివేకానంద



నేను చెప్పవలసింది
ఏమైనా ఉంటే గాని
నా పెదవులు విప్పను,
నాకేమైనా గౌరవం
ఉన్నదంటే అందువల్లనే.

- బెర్నార్డ్‌షా

ఇతరులను
ప్రేమించగలిగిన వాడు
స్వేచ్ఛను ప్రేమిస్తాడు.
తనను తాను ప్రేమించుకునేవాడు
అధికారాన్ని ప్రేమిస్తాడు

- హాట్లేజ్



లక్షలాది మంది ప్రజలు ఆకలి
అజ్ఞానంలో బ్రతుకుతున్నంత వరకు
వారి రక్తంతో విద్యావంతులైన మనం
వారిని పట్టించుకోని ప్రతి మనిషిని
ద్రోహిగా భావిస్తాను.

- వివేకానంద

తాను చేసిన
మంచి పనిని పదే పదే
చెప్పుకోవడం వల్ల
ఆ పని మంచిని కోల్పోతుంది.



జీవితంలో ఆశ అనేది
మనిషిని
కర్తవ్య ప్రేరితుడిని చేస్తుంది.
- అంబేద్కర్

తాము విశ్వసించే కృషి
చేసే ఆదర్శానికి ప్రమాదం
వచ్చినప్పుడు నిజాయితీపరులు
ప్రతిఘటిస్తారు, ద్రోహులు
బయటపడతారు, వీరులు
పోరాడుతారు, బలహీనులు
దిగజారిపోతారు.



జీవితం ఆనందమయం
ఆనందంలో ప్రభవించి ఆనందంలో
జీవించి, ఆనందంలో విలీనం
కావటమే జీవితలక్ష్యం. బాధలూ,
కష్టాలూ మధ్య మధ్య ముసురుకునే
కారుమబ్బులు. అవి పటాపంచలు
కాకతప్పదు. గగనసీమలో నిత్యము
ధగధగ మెరిసే రవిప్రభ ఆనందం.

పక్షుల కిలకిలారవాలు, పకపకలు
కవితాలత చిగురించడానికి
మూలమై వుండొచ్చు. పిల్ల పక్షిని తల్లి
పక్షి చేరి ఆదరించడం, మగపక్షిని
చూసి ఆడపక్షి స్వాగతం పలకడం
మనం చూస్తూనే వున్నాం. ఈ
దృశ్యాలే మానవునిలో ప్రేమను
నూరిపోశాయని నిస్సందేహంగా
చెప్పవచ్చు.



ఒక మనిషి దృక్పథము మరొకరికి
రెక్కలిచ్చి ఎగురునట్లు చేయలేదు.
కాని ఒకానొక వ్యక్తి అజేయ
విశ్వాసము మరొక వ్యక్తిలో
జ్వాలరగిల్చి దానితో ప్రపంచమునకే
వెలుగు చూపు జ్యోతిని
వెలిగించగలదనుటలో సందేహం
లేదు.

- సరోజినినాయుడు

ఫలాపేక్ష లేని కర్మ ఎంత గొప్పదో,
పరోపకారమూ అంతే గొప్పది. పరమ
పురుషార్థానికి అభిముఖంగా
తీసుకొనివెళ్లే యోగమెంత గొప్పదో,
త్యాగం కూడా అంతే గొప్పది.
త్యాగశీలురకే దేవతలని పేరు.
తల్లిదండ్రుల్నీ, గురువునీ దేవతలుగా
లెక్కించడానికి కారణం వారు తమ
పిల్లలకూ, శిష్యులకూ సంపదనూ,
జ్ఞానాన్ని త్యాగం చేయుటమే.



లేడి వేణుగానానికి ఆకర్షణ చెంది
బంధంలో పడుతుంది.
మిడత దీప కాంతికి లోబడి
నష్టపడుతోంది.
ఎరను చూచి చేప చిక్కుతుంది.
ఈ విధంగా శబ్ద, స్పర్శ, కాంతి, ఎర,
పరిమళం, ఒక్కొకటే
మృత్యుకారణమవుతున్నప్పుడు
అన్నిటికి ఆశపడే మానవుడు ఎంత
జాగ్రత్తగా ఉండాలి?

- వివేకచూడామణి

ఏ సమాజంలో అలుతే నీతి తప్పినవారు
విజయం సాధిస్తారో
ఎక్కడైతే నేరస్థులు ఆరాధ్యులుగా మారతారో
ఎక్కడైతే విలువలు పతనమై
అవకాశవాదం రాజ్యమేలుతుందో
ఎక్కడైతే అసమర్థ పాలన, ప్రజల ఉదాసీనత
కొనసాగుతుందో ఎక్కడైతే అవినీతి
సర్వత్రా తాండవిస్తున్నా కూడా
పట్టించుకోకుండా తమకు కావల్సిన
వాటికోసం ప్రజలు ఆత్రుతగా చూస్తుంటారో,
అక్కడ వ్యవస్థకు సంబంధించిన
పునఃసమీక్షకోసం సమయం
ఆసన్నమైనదని అర్థం

\- క్లిట్‌గార్ట్



విన్నావు కదా అని దేనిని నమ్మొద్దు. నీ
మత గ్రంథాల్లో ఉన్నదనో... మీ గురువో,
పెద్దవాళ్ళో చెప్పారనో నిజమనుకోవద్దు.
ఆచారాలను గుడ్డిగా నమ్మాల్సిన
పనిలేదు. ఎందుకంటే వాటిని
ముందుతరాలనుంచి కొత్త తరాలు
అందుకుంటాయి. కొంచెం పరిశీలించి
ఇంకొంచెం విశ్లేషించాక దేనినైనా
నువ్వు సహేతుకంగా ఆమోదిస్తే... అది
కూడా పదిమందికి ప్రయోజనం
కలిగిస్తుందని భావిస్తే... అప్పుడు
ఆమోదించు. దానికి తగ్గట్టు జీవించు.

\- గౌతమ బుద్ధుడు

హృదయంలో నీతి ఉన్నప్పుడు
ప్రవర్తన అందంగా ఉంటుంది.
ప్రవర్తన అందంగా ఉంటే ఇంటిలో
ప్రేమ ఉంటుంది.
ఇంటిలో ప్రేమ ఉంటే దేశంలో క్రమం
ఉంటుంది.
దేశంలో క్రమం ఉంటే
ప్రపంచం శాంతికరంగా ఉంటుంది.
- స్వామి వివేకానంద



ప్రసంగాడంభరం కంటే సందేశం
గొప్పది. శక్తి ప్రేరితం కాని మాటలకు
విలువేముంటుంది.
మాట్లాడటమనేది సందేశం
ఇచ్చిపుచ్చు కోవడానికే కాని
వినడానికి కాదు. నువ్వు
మాట్లాడేదానిలో నువ్వు సందేశం
ఇవ్వడానికి ఏమైనా ఉందా?
ఉంటే అది ఇవ్వు.

సంపన్నులు చట్టాలపై
ఆధిపత్యం చెలాయిస్తే
అవి పేదలను
మరింతగా అణిచివేస్తాయి.



ఒక ఆలోచన నాటితే ఒక పనిగా
ఎదుగుతుంది,
ఒక పనిని నాటితే అది ఒక
అలవాటుగా ఒదుగుతుంది,
ఒక అలవాటును నాటితే
అందులోనుంచి ఒక వ్యక్తిత్వం
ఎదుగుతుంది,
ఒక వ్యక్తిత్వాన్ని నాటితే అది మీ
తలరాతగా మారుతుంది,
కాబట్టి మీ తలరాతను
సృష్టించుకునేది మీరే!

నైపుణ్యం, ఆశయం, స్ఫూర్తి
ఆలోచనా ధారలను
తడిసి ఆరనివ్వండి - దౌర్బల్యం
బలంగా మారేదాకా -
చీకటి, వెలుతురు అయ్యేదాకా.



ప్రతికూలవాతావరణమే
కార్య సాఫల్యానికి సూచన
సంఖ్యా బలం లెక్కలోనిదే కాదు
సంపదనుకాని, దారిద్ర్యాన్ని కాని లెక్క
చేయవలసిన పనిలేదు.
ప్రతిఘటన ఎంత ఎక్కువగా ఉంటే
అంత మంచిది,
ఒక విషయం ఎంత వినూత్నంగా, ఎంత
విశిష్టంగా ఉంటే దానికి అంత ప్రతికూలత
ప్రారంభ దశలోఎదురవుతుంది,
ప్రతికూలతే కార్య సాఫల్యానికి సూచన
అని మరువకూడదు.

- స్వామి వివేకానంద

సమున్నత లక్ష్యాలను ఎంచుకోండి,
వైఫల్యాలతో వెనక్కి పోవద్దు,
భయపడితే పోటీ ప్రపంచంలో
నాయకులు కాలేరు. కొత్తదారుల్లో
నడిచిన వారే ఈ విజ్ఞాన యుగంలో
విజేతలవుతారు, అందరూ నడిచే
బాటలో వెళితే వెనకే ఉంటారు.
మీవైన కొత్తదారులు వెతుక్కోండి
అప్పుడే మీ జీవితం సరైన బాటలో
సాగుతుంది.

- అబ్దుల్ కలాం



పరిపాలనలో పాల్గొనడానికి
నిరాకరించిన బుద్ధిమంతుడు
దుష్టపరిపాలన క్రింద జీవితం గడిపే
శిక్షను అనుభవించవలసి ఉంటుంది

- రామానందతీర్థ

ఆనందం అనేది ఎక్కడి నుండో
మనస్సులోకిరాదు,
మనస్సులోనే పుట్టి వికసించి
బయటకు వస్తుంది.
అది మన చేతుల్లోనే ఉంది.
- ఛాందోగ్యోపనిషత్



ప్రకృతిలో
నటన అనేదే లేదు.
నటన అన్నది మనిషి
సృష్టించుకున్నదే.
- కాస్పర్ లావేటర్

నిజంగా నెరవేర్చే వాళ్ల
దగ్గరకే బాధ్యతలు
ఆకర్షించుకొంటూ
వచ్చేస్తాయి.

- ఎల్బర్ట్ హాబర్డ్



# నగ్నసత్యాలు

ఛాందసుండు పెక్కు సైన్సులు
చదివినా గ్రహణ శాంతి కొరకు
గంగమునుగు
అంధుడేమి చూచు
అద్దాలు పెట్టినా!

ఆకలి మంటలు ఒకచోట,
అన్నపు రాసులు ఇంకొక చోట

వాసన నూనెలు ఒక చోట,
మాసిన తలలు ఇంకొక చోట

కమ్మని చకిలాలు ఒక చోట,
గట్టి దవడలు ఇంకొక చోట

కళా ప్రదర్శనలు ఒక చోట,
కళారాధకులు ఇంకొక చోట

అనుభవమంతా ఒక చోట,
అధికారమున్నది ఇంకొక చోట
- కాళోజీ



తిండి పెట్టనేల తినలేని బొమ్మకు
మాడ్చనేల తోటి మనిషి కడుపు
మానవతను చంపు
మతమేమి మతమురా

అరిష్టానికి
రాచబాట
ఆధిక్యతా
భావన



నోరులేని హుండీకి
నోట్లతో సత్కారం,
నోరార అడిగే యాచకునికి
ఛీ అంటూ ఛీత్కారం.

కొండకెళ్ళి గుండు
కొట్టించుకుంటే పోవడానికి
పాపాలంటే తల్లో పేలా!



చావుకు భయపడినచోట
క్రూరులదే పై చేయి,
ఎదిరించి నిలిచిన చోట
వీరులదే పై చేయి.

80 శాతం ప్రపంచ వనరులని,
20 శాతం సంపన్నులు ఆరగిస్తుంటే,
80 శాతం పేదలు మాత్రం ప్రపంచ
ఉత్పత్తిలో 20 శాతంతో
సరిపెట్టుకుంటున్నారు.



పాపాత్ములు మహాత్ములుగా
చెలామణి అవుతున్న రోజులివి -
కాటు వేయడానికి స్వేచ్ఛ ఉన్నప్పుడు
కత్తి ఝళిపించడానికి
హక్కు వుండదా?

మనమంతా మోకరిల్లబట్టే
కొందరు గొప్పవాళ్ళుగా చెలామణి
అవుతున్నారు. మనం ఠీవిగా
నిలబడితే వారి గొప్పతనం
నట్టేట కలుస్తుంది



ఆ గుడిసెలో మందు లేక
చావు బ్రతుకుల సామాన్యుడు
ఈ భవంతిలో మందుకొట్టి
చిందులేసే కామాంధుడు.

రాళ్లు కొట్టి ఇల్లు కట్టే చేయి
సాయంత్రానికి క్రిందికి వస్తుందంటే
ఆ తప్పు వాడి అనాటమీది కాదు.
బోడి ఎకానమీది.



## దేశభక్తి - జాతీయత

తలదాచుకొనుటకు నెలవు జానెడు లేదు
అనయంబు నా దేశమనుట యేల

కడుపు కాలుచునుండ కనికరించరు
కాని నా జాతి అను భ్రాంతి నాకు యేల

మనిషిగా తలయెత్తి మసలనీయరు కాని
నాదు సంస్కృతి యని మిన్నంట నేల

నా మాట గ్రామ్యమై నగుబాటు పాలాయె
నా భాష యన్న యానందమేల
- గుంటూరు శేషేంద్రశర్మ

తిరుపతి వెంకటేశ్వరస్వామి
ఆభరణములవిలువ 30 వేల కోట్లు,
సంవత్సరానికి సమకూరుతున్న
బంగారం 700 కిలోలు
దైవత్వం శృతిమించితే
మానవత్వం మరుగునపడదా!



వ్యక్తిని చంపితే ఏముంటుంది,
వ్యవస్థను మార్చాలి,
నీవు ఒక వ్యక్తిగా
చంపలేవు,
నీకు జనశక్తి కావాలి.

పిండములను చేసి పితరులను
తలపోసి కాకుల ముందు పెట్టు
గద్దలారా పియ్యి తినెడి కాకి
పితరుడెట్లాయెరా



నరుని కష్టపెట్టి నారాయణుని గొల్చు
ధర్మహీనులున్న ధరణి మీద కాలు
మోపలేక గబ్బిల మొక్కటి
చరణయుగలి దివికి చాచి నడుచు.

- జాషువా

బల్లి పలికె, నల్లపిల్లి ఎదురొచ్చె,
కుక్క ఏడ్చె, నక్క కూసెననుచు
పనులు మాను జాతి,
పనికిమాలిన జాతి.



వేద భూమిలోన విష్ణావతారాలు
సారె సారె కొనసాగనేల
ఇచ్చట తప్ప పాపమెచ్చట పెరగదా!

నక్షత్రాలు, జ్యోతిషశాస్త్రము, గుర్తులు,
సంజ్ఞల ద్వారా ముందుగా
అదృష్ట-దురదృష్టాలను అంచనా
వేయడం మంచిగాని, చెడుగాని
జరుగబోతుందని ఊహించి
చెప్పడం అనునది
అసంబద్ధమైన విషయం.
- గౌతమబుద్ధుడు



ఏది పాపం, ఏది పుణ్యం, అన్నది నిన్ను,
నీ వ్యక్తిత్వాన్ని బట్టి నిర్ణయించబడుతుంది,
తనలో అంతర్గతమైన కొన్ని వాంఛల్ని
అరికట్టలేని మానవుడు పాప పుణ్యాలను
సృష్టించుకున్నాడు, విచ్చలవిడిగా చెలరేగే
పశువాంఛలకి ఆనకట్ట కట్టలేక - పాపం
అనే భయంకర పదాన్ని సృష్టించుకొని
తనని తానే భయపెట్టుకున్నాడు.

జ్యోతిష్యశాస్త్రము వంటి
మిథ్యాసంబంధ విషయాలను
అనుసరించడం వ్యక్తి బలహీన,
మానసికస్థితిని సూచిస్తాయి. అవి
మన మనస్సులో బలంగా
నాటుకోవడం ప్రారంభం అయినవి
అంటే ఒక మంచి వైద్యుణ్ణి
సంప్రదించడంగాని,
మంచి ఆహారం, విశ్రాంతి
తీసుకోవడం గాని అవసరము.
- స్వామి వివేకానంద



అణిచి వేస్తే పుడతాడు
అసమ్మతివాది,
పీడిస్తే లేస్తాడు తీవ్రవాది,
వేటాడితే చెలరేగుతాడు
ఉగ్రవాది.

ఔదార్యాన్ని చూపించే వాళ్ళు గుళ్ళూ
గోపురాలు నిర్మించుకోండి,
సానుభూతి చూపించేవాళ్ళు సత్రాలు,
చావిళ్ళు కట్టించుకోండి. కాని ఈ
మనుషులకోసం హక్కులకోసం
ఆలోచించే వాళ్ళు పోరాటానికి
సిద్ధంకండి.



గుడిలోని దేవుడు రాయే, గుడి
మెట్లూ రాళ్ళే, ఆ దేవుడు అనంత కోటి
భక్తుల హస్తాలతో
నివాళులందుకుంటాడు,
మెట్లు కోటానుకోట్ల పాదాలచేత
తొక్కబడతాయి.

# మధుర వచనాలు

నాకు గతాలు లేవు,
కాలం వాటిని కబళించింది,
రేపు అన్నది లేకపోవచ్చు,
కానీ ఈరోజు మాత్రం
నాదగ్గరుంది.

ప్రతి తరం తండ్రుల పైన
తిరుగుబాటు చేస్తుంది. తాతలతో
స్నేహం చేస్తుంది.

- లాయిస్ మమ్‌ఫోర్డ్



సామర్థ్యం కన్నా కష్టించి
పని చేయడం వల్లనే
ఎక్కువ విజయాల్ని
సాధించగలం.

పోయిన
పీనుగుల మీద పడి
పోయే పీనుగులు
ఏడుస్తున్నాయి.



ఓ భార్య తన భర్తను
అర్థం చేసుకోవడం
మొదలుపెట్టాక
అతను చెప్పేది వినటం
మానేస్తుంది.

# నేను నా భర్త

నెమ్మదిగా పనిచేస్తే నాది నత్త నడక -
అతనిది నిదానము

ఏదన్నా చేయకపోతే నాది బద్ధకము -
అతనిది బిజి

స్వతంత్రించి ఏదైనా చేస్తే నాది ఆరాటం -
అతనిది చొరవ

పరులకు సాయం నాది నటన - అతనిది
సహకారం

నా మంచి అతనికి ఎప్పుడూ గుర్తుండదు -
నా పొరపాట్లు అతను
ఎప్పుడూ మరిచిపోడు.



ప్రజలకు సలహాలు ఇచ్చేవాళ్ళు కాదు
కావల్సింది, వాళ్ళని అర్థం చేసుకునే
వాళ్ళు కావాలి.

ఐదు కిలోలమాంసం రెండు
కుక్కలకు రూములో వేస్తే అవి
తినకుండా రెండు కుక్కలూ
ఒకదానికొకటి నా కంటే నాకని
కొట్లాడి గాయపరచుకొని,
మాంసాన్ని చిందరవందర చేసి
తెల్లవారి గాయాలతో అలసి
కనబడతాయి. అదే ఐదు మేకలు
ఇంత గడ్డి వేస్తే ఉన్న దాంతో
సరిచేసుకొని తిని ఒకదానిపై ఒకటి
పండుకొని ఉంటాయి.



పల్లె తల్లి వంటిది,
పట్నం ప్రియురాలు వంటిది,
పల్లె రమ్మంటుంది,
ప్రియురాలు తెమ్మంటుంది.
- చిలకమర్తి లక్ష్మీనరసింహ పంతులు

తానన్న మాట వినంటే
అతనికి ఆమె ఊర్వశి,
ఏనాడైనా కాదంటే
ఆనాటి నుండి ఆమె రాక్షసి.



శరీర అవసరాలకు ఆకలి, కామం,
నిద్ర ఇవి తీరగానే సహజంగానే నేను
ఎవరిని అనే ప్రశ్న ఉదయిస్తుంది,
వెంటనే ఆ ప్రశ్నకు జవాబు రాదు,
అప్పుడే అతనిలో అహం
అంకురిస్తుంది. దాంతో పతనం
ప్రారంభమవుతుంది, పతితుడైన
కొలది పవిత్రుడనుకుంటాడు
ఇదే అహం.

నీలోని బలహీనతలను
నీచులకు
తెలియచేయకూడదు,
సమయం చూసి
హేళన చేస్తారు.



మధిరని దురలవాట్లలో చేర్చడం
మహాపరాదం, మధిర ఈ ప్రపంచాన్నుంచి
నీచమైన తన అనుభవాలనుంచి తనను
తాను మభ్య పెట్టుకొని కొన్ని గంటలైనా
దేహము, మనస్సు మరో స్థితిలో ఇచ్చే నూతన
అనుభవం కోసం ప్రయత్నించటం, ఇది
త్రాగినపుడు కవి మహాకవి, శిల్పి మహాశిల్పి
అవుతాడు, అలాగే దొంగ గజదొంగ,
అబద్దాలకోరు, యింకా అబద్దాలాడుతాడు,
హంతకుడు రాక్షసుడవుతాడు, మధిర మనిషి
సహజ గుణాన్ని హెచ్చవేస్తుంది. మనుషుల్లో
దొంగలు, అబద్దాలకోరులు ఎక్కువ కనుక ఇది
చాలా చెడు వ్యసనమనే అభిప్రాయం
ఏర్పడింది. త్రాగడమనే అలవాటు నిన్ను
లొంగదీసుకోకుండా చూసుకోవాలి.

## గర్భస్రావంపై స్త్రీసంఘాలు

గడప దాటనివ్వలేదు
ఆనాటి మూర్ఖులు
కడుపు దాటనివ్వడం లేదు
ఈనాటి మూర్ఖులు.



స్త్రీ పక్షిగా మారగలదు
పురుషుడు
క్రూరపంజరంగా
మారనని
ప్రమాణం చేస్తే.

మనుషులిప్పుడు వేగంగా
ప్రయాణిస్తున్నారు, అయితే వాళ్లు
ఉత్తమ గమ్యాలవైపు వెళతారో లేదో
తెలియడంలేదు.



ఈ శతాబ్దంలోని
దురదృష్టమేమిటంటే
నేర్చుకోవడం మానేసి,
వారు బోధించడం
ఆరంభిస్తున్నారు.

సహనానికి, మొండితనానికి
తేడా ఎక్కడంటే
ఒకటి సంకల్ప బలం వల్ల వస్తుంది.
రెండవది అది లేకపోవడం వల్ల
ఏర్పడుతుంది.

\- రాబర్ట్



ప్రతిపక్ష సభ్యుడిగా చెప్పిన మాటల్ని
అధికారంలోకి వచ్చాక చెప్పకూడదు,
ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ
నాయకులు పాటించే ఏకైక
సిద్ధాంతం ఇదే.

\- జాన్ గ్లాస్‌వర్త్

చిన్నారుల చెవిన పడిన
ప్రతిమాట
వారి శీలాన్ని
ప్రభావితం చేస్తుంది.
- హోసా బెల్లావ్



చిరునవ్వుల వరమిస్తే,
చితినుండి లేచొస్తా
మరు జన్మకు కరుణిస్తే
ఈ క్షణమే మరణిస్తా.

సోమరితనం అసంతృప్తికి,
అసంతృప్తి అసమర్థతకు
దారి తీస్తుంది.
- సర్ విన్స్టన్ చర్చిల్



మానవుడు ప్రభాత సూర్యుడు.
ఆకాశమంత భవిష్యత్తు ముందున్నది.
భావి శుభోదయం కోసం తన
సర్వస్వమూ సమర్పిస్తూ ఆశతో
ముందడుగు వేస్తాడు. ఉజ్జ్వల
భవితవ్యం కోసం ప్రతీక్షిస్తూ
వర్తమానంలో జీవిస్తాడు,
వేదనాజ్వాలతో వివేకదీపిక
వెలిగించుకుని అనంతమైన
భవితవ్యం దిశకు సాగిపోయే
నిత్యయాత్రికుడు మానవుడు.

ఆశ అనేది విడువవద్దు.
ఎందుకంటే ఆశ ఫలించే
రోజు తప్పక వస్తుంది.

- మౌంట్ క్రిప్తో



జీవిత మాధుర్యాన్ని
చవిచూడాలంటే
గతాన్ని మరచిపోయే శక్తి
మనలో ఉండాలి.

ఈ భూమిమీద నిజమైన సమత్వం
ఇంతవరకెన్నడూ లేదు, ఇకముందు
కూడా ఉండబోదు, ఇక్కడ మనం
అందరం సమానంగా ఉండటం ఎలా
సాధ్యపడుతుంది, సాధించజాలని ఈ
రకపు సమానత్వం మరణమే
అవుతుంది. మనిషికి, మనిషికి మధ్య
భేదాన్ని కలుగజేస్తున్నది ఏమిటి, బుద్ధి
వైభవంలో తేడాయే ఎక్కువగా ఈ
భేదానికి కారణమవుతుంది.
మనమంతా సమానమైన
తెలివితేటలతో జన్మించలేదు కదా!



విషయాలను
మితిమీరి అనుభవిస్తే
బుద్ధి మలినమై
వివేకం నశిస్తుంది.

ఎందుకు వ్యాకులం చెంది
ముఖింపై ముడతలు
తెచ్చుకుంటావు.
చిరునవ్వు నవ్వుతూ
బుగ్గలపై సొట్టలు తెచ్చుకో.



పెళ్లి చూపుల్లో నువ్వు చూసింది నన్ను
కాదనుకుంటాను. నా అందాన్ని చూసి ఉంటావు.
నా ఆస్తిపాస్తుల్ని చూసి ఉంటావు, నీకు కావల్సింది
భార్య కాదు ఒక శరీరం. అలంకారంగా వెంట
తిప్పుకోవడానికి, నీకు నీ కుటుంబానికి చాకిరీ
చేయడానికి ఒక బానిస కావాలి భార్య కాదు.
నీకు కావల్సింది తోడు కాదు ఎత్తుపల్లాలు ఉన్న
శరీరం, నిదురలో కూడా నీవు కదిలినప్పుడు నీ
కాలికో, చేతికో నా మాంసం ముద్దలు తగలాలి.
నీకు కోరిక కలిగినప్పుడు నా నగ్న శరీరం కావాలి,
నీకు కాటేసి విషం దించుకోవడానికి నా రెండు
పెదవులు కావాలి. నీకు మనసుతో పనిలేదు,
ఇష్టాయిష్టాలతో పనిలేదు, నీకు కావలసినది
భార్య కాదు, నీకు సుఖపడటానికి
ఒక శవం కావాలి.

అతనికేమీ తెలియదు.
అన్నీ తెలుసు అనుకుంటాడు,
రాజకీయ జీవితానికి
కావల్సింది అదే



మతాన్ని నమ్మినప్పటికీ
మనుషులు క్రూరత్వంతో ఉన్నారంటే
అసలు మతమనేది
లేకపోతే ఏమవుతుందో

- ఫ్రాంక్లిన్

ప్రతిరోజు కొంత కాలాన్ని
పిల్లలకోసం కేటాయించటమే
తల్లిదండ్రులు తమ సంతానానికి
ఇవ్వగల ఉత్తమ వారసత్వం.



దురాశపరుడైన వ్యక్తిని
ధనంతోను, మొండిఘటాలను
అభినందనలతోను, అవివేకిని
హాస్యంతోను, పండితుడిని
నిజంతోను జయించవచ్చు.

వయసు మీరిన తర్వాత మనకు
అవసరమైన ఆశ్రయం ఇవ్వగలిగినది
విజ్ఞానమే, అయితే వయస్సులో
ఉన్నప్పుడు మొక్క నాటితే తప్ప పెరిగి
పెద్దదై వార్ధక్యంలో అది తగినంత
నీడను మనకు సమకూర్చలేదు.



రచయితలు
గాలిలో మేడలు కడతారు,
పాఠకులందులో
కాపురమంటారు,
పబ్లిషర్స్ అద్దె వసూలు
చేసుకుంటారు.

మానవ ప్రాణికి శరీరమే రథం,
ఇంద్రియాలే అశ్వాలు, బుద్దే సారథి.
బుద్ధిని ఆత్మ ఆధీనంలో వుంచుకొని
నడిపితే మహారథికుని వలె
ఏ ఆటంకం లేకుండా
జీవితం సాగుతుంది!



ఈ దేశంలో ఒక రోజు నీతి
షికారుకొచ్చింది, అధర్మం, అసత్యం,
అన్యాయం ఆమెను రేప్ చేశాయి,
ఫలితం అవినీతిని ప్రసవించి
ఆమె మరణించింది.

ఆదుకునే హృదయం ఉన్నవారికి
మాత్రమే విమర్శించే
హక్కు ఉంటుంది.



ఇతరులను క్షమించలేనివాడు
తనను క్షమించమని
అడగటానికి అర్హుడు కాదు.

ఈరోజే పశ్చాత్తాప పడి
పొరపాటు దిద్దుకో
రేపు చాలా ఆలస్యం
అవుతుంది.



తక్కువ ఉన్నవాడు
పేదవాడు కాదు.
కాని అధికంగా
కోరేవాడే పేదవాడు.

శిరసావహించడం తెలిసినవారికే
ఆజ్ఞాపించడం తెలుస్తుంది,
ముందు విధేయత నేర్చుకోండి.



నిరంతరం ఎదుటి వారి
మెప్పుకోసం తాపత్రయపడేవాడు
తన సహజ గుణాలు,
మనశ్శాంతిని కోల్పోతాడు.

కర్మేంద్రియాలపై
పూర్తి అదుపు
కలిగి ఉండుటయే
నిజమైన విజయం.



జాతీయోత్పత్తి కంటే
జాతి ఆనందమే ముఖ్యం

మనల్ని మనం మానవజాతికి
చెందినవారిగా భావిస్తాము. అది
నిజమేకాని, మనలో మానవత్వం
ఎంత ఉన్నదో పరిశీలించుకోవాలి.



మెలకువ వచ్చాకే,
నేను ఇంతవరకు
నిద్రలో ఉన్నాను
అని గ్రహిస్తారు.

తల్లిదండ్రుల నడవడిక
పిల్లలకు
విద్యాబోధన వంటిదని
మరచిపోరాదు.



ఈర్ష్య పడకుండా
ప్రశంసించగలగడం
నేర్చినవారు
అదృష్టవంతులు.

ఈరోజు నీవు చెప్పే అబద్దం
రేపు మళ్ళీ అబద్ధం
చెప్పేందుకే ప్రేరేపిస్తుంది.



చేయాల్సిన పనిని సక్రమంగా
పూర్తి చేయడమంటే బాధ్యతని
సరిగ్గా నిర్వర్తించడం.
ఇందుకు మీ సామర్థ్యాన్ని
సంపూర్ణంగా వినియోగించాలి.

మనం లోకానికి ఆనందాన్ని పంచితే
ఆనందం లోకం నుంచి
మనకు లభిస్తుంది,
దు:ఖాన్ని పంచితే
దు:ఖమే లభిస్తుంది.



తన గురించి తాను నిజంగా
తెలుసుకోగలిగిన వాడే
సంపూర్ణ వ్యక్తిత్వంతో
తనమీద తనే
ఆధారపడి బ్రతుకగలడు.

జ్ఞానం నేలపై నడిస్తే, మూర్ఖత్వం
రెక్కలు కట్టుకొని ఎగురుతుంది.



దీనత్వం, పిరికితనం,
అలసత్వం అనే లక్షణాలు
కార్యసాఫల్యానికి
బద్ధ శత్రువులు.

ప్రపంచానికి
జీవం పోస్తున్న సూర్యుడు,
చీకటికి అందాన్నిస్తున్న
చంద్రుడు, నక్షత్రాలు అన్నీ
ఒంటరి జీవితాన్నే గడుపుతున్నాయి.



ఆకాశం మొగుడైతే
భూమి పెళ్ళాం కాబోలు
అందుకే వడగళ్ళు రువ్వినా,
సిరిజల్లు కురిసినా
మౌనంగా భరిస్తుంది
మధ్య తరగతి ఇల్లాలులా.

అతితక్కువ వాగ్దానాలు
చేసినవారికి మీరు ఓట్లు వేయండి.
అలా చేస్తే మీకు అతితక్కువ
ఆశాభంగం కలుగుతుంది.



ధనాన్ని దైవంగా
కొలిచి చూడు
అది దయ్యమై
నిన్ను పీడించకపోతే నన్నడుగు.

శక్తి కంటే
క్షమత గొప్పది.
సౌందర్యం కంటే
సహనం గొప్పది.



అన్నం కుతకుత ఉడుకుతోంది,
పండించిన వాని నోట్లో పడలేక
పోతున్నానని...

సుఖాలు లభించినా,
లభించక పోయినా
ఆనందంగా జీవించగల విధంగా
ఆత్మకు శిక్షణ నివ్వాలి.



హక్కులపట్ల
అంతరాంతరాలలో
నమ్మకం లేనివాడు
వాటిని గూర్చి ఆవేశంగా
మాట్లాడతాడు.

ఉన్నత పదవులు గొప్పవారిని
మరింత గొప్పవారిగాను,
అధములను
మరింత అధములుగా
తయారుచేస్తాయి.



ఇతరుల దోషాలను చూసినట్లే
తమ దోషాలను కూడా
చూడగలిగితే దుర్మార్గం
తొలగిపోవడం తథ్యం.

దేవున్ని కేవలం భయం వల్ల
పూజించే వారు,
దయ్యానికి కూడా
సాగిలపడతారు.



మనం ఇతరులనుండి
ఏమి కావాలని కోరుతున్నామో
దానిని పొందడానికి గల అర్హత
మనం పొంది ఉండాలి.

కత్తిరించడం వల్ల
పూలపొద మరింత
శోభాయమానంగా మారినట్లు,
విమర్శించబడుట వలన
మనం ప్రకాశిస్తాం.



రక్షించుటకు
శక్తి లేనిచో,
సృష్టించుట
మహాపాపం.

ఎదుటి వారికి
సలహా ఇవ్వటం కంటే
ఎవరి సలహాలు వారే
పాటించడం మంచిది.



ఈ ప్రపంచంలో
ద్వేషాన్ని ద్వేషం ద్వారా
నిర్మూలించలేం,
ప్రేమ ద్వారా మాత్రమే
దాన్ని పరిమార్చగలం.

పుస్తకమనేది నోరు తెరవని
ఉపన్యాసకుడు, మౌనం వహించిన
మహాకవి, ఒంటరితనాన్ని పోగొట్టే
స్నేహితుడు, మరో ప్రపంచానికి కొని
పోయే ఇంద్రజాలికుడు.

- గిరిధర్ రావు



మనలో ప్రతిభను ఇతరులు
గుర్తించాలనుకుంటే, ఇతరులలోని
ప్రతిభను గుర్తించడానికి
వెనుకంజ వేయకండి.

- మహాత్మగాంధీ

తన అభిప్రాయాలను
మార్చుకోలేని వ్యక్తి
తన పొరపాట్లను
సరి చేసుకోలేడు.



ఉత్పత్తి చేయనివానికి సంపదను
అనుభవించగల హక్కులేనట్లే
ఆనందం ఇవ్వని వానికి దాన్ని
అనుభవించే హక్కు ఉండదు.

శక్తివంతుల్ని చూసి భయపడాల్సిన
పనిలేదు, వారిని అధిగమించే
మార్గం ఆలోచించాలి. ప్రతి వానికి
ఒక బలహీనత ఉంటుంది.



రెండు కుందేళ్లను
వేటాడబోయినవాడు
ఒకదానిని వదులకుంటాడు.
రెండో దానిని పోగొట్టుకుంటాడు.

శ్రమ నీ ఆయుధమైతే
విజయం నీ బానిస అవుతుంది.



మహోన్నత వ్యక్తిత్వం ఎక్కడున్నదో
గ్రహించడం చాలా కష్టం,
ఆ ఛాయలు మనలో కూడా
ఎంతో కొంత ఉంటేనే
అది సుసాధ్యం.

కరుణ కన్నా గొప్ప ధర్మం లేదు,
స్వాతంత్ర్యం కన్నా
గొప్ప అనుభూతి లేదు,
మానవ శ్రేయస్సు కన్నా
గొప్ప గమ్యం లేదు.

\- బాలగంగాధర్ తిలక్



బద్ధకం మనోదౌర్బల్యానికి చిహ్నం,
బద్ధకాన్ని పారద్రోలితే
మానవుడు విజయం
సాధించినట్లే.

\- గురజాడ

కఠోర పరిశ్రమతో
చేజిక్కే ఫలితమే
ఆనందం కలిగిస్తుంది.



సుఖం కలిగినప్పుడు ఇదంతా
నా ప్రయోజకత్వమనే అహంకారం,
దు:ఖం కలిగినప్పుడు వారివల్లా
వీరివల్ల వచ్చిందని
ఇతరులపై నెడతారు.

సంతోషాన్ని మించిన
సర్వోత్తమ పౌష్టికాహారం
మరొకటి లేదు.



సత్యంకోసం దేనినైనా
వదులుకోవచ్చు,
కానీ సత్యాన్ని
దేనికోసం త్యాగం చేయరాదు.

అక్షర రూపం దాల్చిన
సిరా చుక్క
లక్ష మెదళ్లకు కదలిక.
- కాళోజీ నారాయణరావు



ఒక దేశం
తయారు చేసే
నాయకులను బట్టి
ఆ దేశం
గుర్తింపు పొందుతుంది.

కోపాన్ని విడిచిపెట్టు,
అహంకారాన్ని అణుచుకో,
అప్పుడు నీవు
అన్ని బంధాలనుండి
విముక్తుడవవుతావు.



కవి పేద ప్రజలకు
చెందాలి,
అక్షరమై
అందరికి అందాలి.

గొప్ప పనులు చేయడానికి
కావల్సింది బలం కాదు
పట్టుదల మాత్రమే.



సంపన్నుని జీవితం వేయించిన
పల్లిగింజలాంటిది. రుచిగా ఉండి
తాత్కాలికానందం యిస్తుంది. సంఘ
సేవకుని జీవితం పచ్చిగింజ లాంటిది.
జీవితం కలిగి మొలకెత్తి విస్తరించి
ఫలించి పదిమందికి
ఉపయోగపడుతుంది.

ధనవంతులు తమ సంపదను సులభంగా దాచుకోగలరు. పేదవారు ఎంత ప్రయత్నించినా తమ పేదరికాన్ని దాచుకోలేరు.



తాము చెప్పిన మాటలపై రాజకీయ నాయకులకు విశ్వాసం ఉండదు, కాబట్టి ఇతరులు వారిని నమ్మితే ఆశ్చర్యపోతారు.

గొప్ప అతిథికి మర్యాద చేసినట్టే
అందరితోను ప్రవర్తించు.
ఇతరులనుంచి
నువ్వు కోరుకునే మర్యాద
ఇతరులకు అందజేయి.



ఒక వ్యక్తి పేదరికాన్ని, సంపదను
నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదన
గానీ, ఆదాయం గానీ కాదు. అతని
ఆదాయానికి ఖర్చులకి ఉన్న
వ్యత్యాసం మాత్రమే.

ఆధునిక విప్లవాలన్నీ
అధికారం హస్తగతం
చేసుకోవడంతోనే
ముగిశాయి.



అందరూ బిజీబిజీ,
ప్లీజ్ గాలి పీల్చటం
మరిచిపోకండి.

పలుకుబడి సేవింగ్స్ ఖాతా లాంటిది,
మనం దానిని ఎంత తక్కువ
వాడుకుంటే అంత
ఎక్కువగా దానిని పొందుతాం.



తప్పులు ఎవరైనా చేస్తారు,
మూర్ఖులు మాత్రమే
వాటిని సరిదిద్దుకోకుండా
గడుపుతారు.

సంభాషణే ఒక నాగరికత. ఒక మాట
అది వివాదాస్పదమైనప్పటికీ ఎదుటి
వారితో సంబంధాలు పెంచుతుంది.
కాని మౌనం మనిషిని ప్రపంచం
నుండి వేరు చేస్తుంది.



సోదర మానవులంటే
సోదరులు మాత్రమే
మానవులనుకునే స్టేజిలోనే
మనమింకా ఉన్నాం.

\- రావిశాస్త్రి

పుస్తకంలోని విద్య, ఇతరులదగ్గర
దాచిపెట్టిన ధనం సమయానికి
అక్కరకు రాదు. కాబట్టి విద్య
ఎప్పుడూ కంఠస్థమై ఉండాలి. ధనం
ఎప్పుడూ తన వద్దనే ఉంచుకోవాలి.

- సుభాషిత రత్నావళి



మనకు దేని గురించీ ఒక్క శాతంలో
లక్షోవంతు కూడా తెలీదు,
ఇది సత్యం

- థామస్ అల్వా ఎడిసన్

ఏ కాలంలో అయినా
జాతి భవిష్యత్తు యువకుల
భావాలమీద
ఆధారపడి ఉంటుంది.

ఇతరుల స్వేచ్ఛను
నిరాకరించే వ్యక్తులు
స్వేచ్ఛకు అనర్హులే

- లింకన్

తప్పులు చేసేవారికి
కోపం ఎక్కువ,
క్షమించగలిగే వారికి
శాంతం ఎక్కువ.
- పైథాగరస్



కష్టాలనేవి కలకాలం ఉండవు,
క్లిష్ట సమస్యలు వచ్చినప్పుడు
స్థిర చిత్తులై నిలవండి.
- ఓంకార స్వామి

మనిషి ఎప్పుడూ
విఫలమవడు,
ప్రయత్నాన్ని
వదులుకుంటాడు, అంతే.



భూతకాలంలో
నివసించేవారు
వర్తమానంలో
భవిష్యత్తును
ఎలా చూడగలరు?

అందరూ వ్యతిరేకించినప్పటికీ
ఒప్పు ఒప్పు గానే ఉంటుంది.
అందరూ సమ్మతించినా
తప్పు తప్పుగానే ఉంటుంది.
- కార్డినల్ న్యూమన్



ఎప్పుడూ ఏ పని చేయని
వ్యక్తులు మాత్రమే తప్పులు చేయరు.
చేసిన తప్పులు చేయకూడదు
కాని అసలు తప్పే
చేయకూడదనుకుంటే
కుదరదు.
- రూజ్వెల్ట్

ఇతరులకు చిన్నహాని
జరిగినప్పుడు సరదాగా చూస్తాం.
అదేమనకు జరిగిందో
భూమ్యాకాశాలను ఏకం చేస్తాం.
- విలియం రోజర్స్



ఏ కోపమైనా చివరకు
పశ్చాత్తాపంతోనే ముగుస్తుంది.
ఈ విషయం
గుర్తుంచుకోండి.
- లెయిర్డ్

ప్రపంచంలో
ఎన్ని బాధలున్నా
అన్ని బాధల్నీ మనుషులు
అధిగమిస్తూనే ఉన్నారు.
- హెలెన్ కెల్లర్.



యోగం అంటే మరేంలేదు, కాసేపు
మనోవ్యాపారాన్ని అరికట్టడమే.
వేడెక్కిన ఇంజనుకు చల్లదనం
అవసరమైనట్లే నిరంతరం
ఆలోచించే మనసుకు ప్రతి రోజు
కాసేపయినా విశ్రాంతి ఇవ్వాలి.

నక్షత్రాలను చూడడానికి
చీకటి అడ్డురాదు.
పై పెచ్చు అది
మీ దృష్టికి సహకరిస్తుంది.
- చార్లెస్ బియర్డ్



క్షమించడం
అనేది ప్రేమ తాలుకు
మరోరూపం మాత్రమే.
- ఆర్. నీబర్

మనిషికి ఎప్పుడూ
రెండు ప్రత్యామ్నాయాలుంటాయి.
తేలికైన ప్రత్యామ్నాయం ద్వారా
తేలికైన ఫలితమే లభిస్తుంది.
- యూనస్

మిమ్మల్ని చూసి
ఒక కుక్క మొరిగిందనుకోండి,
మీరు మళ్ళీ మొరగరు కదా.
మనుషుల విషయంలోనూ
ఇదే సూత్రం పాటించండి.
- జార్జ్ హెర్బర్ట్

ఇద్దరు వ్యక్తులు ఒక పని చేస్తూ
నిరంతరం ఏకీభవిస్తున్నారంటే
అందులో ఒకడు వ్యర్థుడన్నమాట.
నిరంతరం ఇద్దరూ
వాదించుకుంటున్నారంటే
ఇద్దరూ వ్యర్థులే.



సమస్యను విమర్శించి
విశ్లేషించాలే కానీ వ్యక్తుల్ని కాదు.
చాలా మంది మేనేజర్లకు
తెలియని సూత్రం ఇది.

ప్రకృతి మనకు చూపు
ప్రసాదించింది. మనం స్వయంగా
ముందుచూపు (విజన్)ను
సృష్టించు కోవాలి.



డబ్బెప్పుడు ఐడియాస్‌ను
సృష్టించదు. పై పెచ్చు ఐడియాస్
డబ్బును సృష్టిస్తాయి. అందుచేత
డబ్బుకంటె ఐడియాస్‌కు అగ్రస్థానం
ఇవ్వండి. మూర్ఖులవద్ద కూడ
డబ్బులుండొచ్చు.

చదువు వచ్చి పుస్తకాలు
చదవని వ్యక్తికి,
చదువురాని వ్యక్తికి
పెద్ద తేడా లేదు.
- మార్క్ ట్వెయిన్



వాడని ఇనుము తుప్పుపడుతుంది
కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది
బద్ధకం మెదడుని నిస్తేజం చేస్తుంది
- లియోనార్డో డావిన్సీ